క్లుప్తంగా

10న చెకుముకి టాలెంట్ టెస్ట్



చెకుముకి టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

చీపురుపల్లి: విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల ల్లో ఈనెల10వ తేదీన చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నామని ఆసంస్థ మండలశాఖ ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీను తెలిపా రు. సంబంధిత వాల్ పోస్టర్లను స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. నవంబర్ 30న మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను స్థానిక బాలుర ఉన్నత పాఠశా లలో నిర్వహించనున్నట్లు చెప్పారు. హెచ్ఎం బేగం, జన విజ్ఞాన వేదిక సభ్యులు అప్పలనాయుడు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలతో అభివృద్ధి పనులు



పూజలు చేసి సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీదేవి

గుర్ల: మండలంలోని చింతపల్లిపేటలో రూ.10 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు సర్పంచ్ జమ్ము శ్రీదేవి సోమవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ ఏక గ్రీవం కావడంతో పంచాయతీకి ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక నిధులు రూ.10లక్షలు పంచాయతీ ఖాతాలో జమచేసింది.ఈనిధులతో గ్రామం లో సీసీరోడ్లు కాలువలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నామని సర్పంచ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జమ్ము అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కేటాయింపు నిర్ణయంపై హర్షం



ఎమ్మెల్యే అప్పలనరసయ్యను సన్మానిస్తున్న జర్నలిస్టులు

గజపతినగరం: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడంపై స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ కరణం రామసత్యం ఆధ్వర్యంలో జర్నలిస్టులు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్యను జర్నలిస్టులు సోమవారం కలిసి సన్మానించారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

శృంగవరపుకోట: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బ్యాడ్మింటన్ పోటీలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. ఇటీవల జిల్లాస్థాయిలో అండర్- 17,19 బాలుర విభాగంలో ఇద్దరు,బాలికల విభాగంలో ఇద్దరు ఎంపికయ్యారు. విద్యార్థులను, బ్యాడ్మింటన్ కోచ్ శ్రీరాములును కళాశాల అధ్యాపకులు అభినందించారు.

యోగా పోటీల్లో తృతీయస్థానం



విద్యార్థి ఝాన్సీని అభినందిస్తున్న ఎస్ఓ జ్యోతి

జామి: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ యోగా పోటీల్లో కుమరాం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని జి.ఝాన్సీ తృతీయ స్థానంలో నిలిచింది. ఈనెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల విభాగం యోగా పోటీల్లో జిల్లా తరఫున పాల్గొన్న విద్యార్థిని ఝాన్సీ మూడవ స్థానంలో నిలిచిందని ఎస్ఓ బి.జ్యోతి సోమవారం తెలిపారు. విద్యార్థినిని ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

అర్హులందరికీ పథకాలు

దత్తిరాజేరు: అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సచివాలయ కార్యదర్శులదేనని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. అర్హత ఉండి సాంకేతిక సమస్యలతో పథకాలు అందని వారు ఉంటే గుర్తించి, సమస్యలను పరిష్కరించి పథకాలు మంజూరు చేయాలని సూచించారు.

హామీలన్నీ అమలు చేశాం



పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- ప్రజాసంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తి
- ఎమ్మెల్యే అప్పలనరసయ్య ఆధ్వర్యంలో వేడుకలు

గజపతినగరం: ప్రతిపక్షనేత హోదాలో వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికిందని, నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. ప్రజాసంకల్పయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయి న సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశే ఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు చేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని నేనున్నానం టూ వారికి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజల కష్టాలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా అనేక పథకాలు రూపొందించి, పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రిగా జగన్ చరిత్ర సృష్టించారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల మనసులు గెలుచుకున్నారన్నారు. అవినీతికి తావు లేకుండా పాలన అందిస్తున్నామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు, ఇంటి స్థలం మంజూరు చేస్తున్నామని తెలిపారు. నాలుగున్నరేళ్ల పాలనలో విద్య, వైద్యరంగాల్లో సమూల మార్పులు తీసుకువచ్చామని వివరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరు బండి జైహింద్‌కుమార్, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్.సత్యారావు, గజపతి నగరం ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, జామి మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూడి వెంకటరావు, కృష్ణార్జున, చిన్నంనాయుడు, రాము నాయుడు, గంట్యాడ, దత్తిరాజేరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు పీరుబండి హైమావతి, సింహాద్రి అప్పలనాయుడు, వర్రినరసింహమూర్తి, రౌతురాజేశ్వరి, సీనియర్ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, రేగ సురేష్, లెంక గణేష్, లెంక రమణ, గేదెల జగదీష్, గేదెల ఈశ్వరరావు, మజ్జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంకల్పయాత్ర చరిత్ర సృష్టించింది

కొత్తవలస: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేత హోదాలో చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ప్రజాసంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా మండలం లోని అర్థన్నపాలెం సమీపంలోని తన క్యాంపు ఆఫీస్‌లో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబుతో కలిసి ఎమ్మెల్యే కడుబండి సోమవారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తెరిగి అనేక పథకాలు రూపొందించారని తెలిపారు. వైఎస్సార్ సీపీ పాలనలో సామాజిక న్యాయం జరిగిందని, దానికి నిదర్శనం ఇటీవల ఎస్.కోట నియోజకవర్గంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కావడమేనని అన్నారు. బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు కృషి చేసిన ఒక్కరికి కృతజ్ఞతలను తెలిపారు. ఈనెల 9వ తేదీన నియోజక వర్గంలో 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమం నిర్వహణకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, జామి,వేపాడ మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, ఎం.జగ్గుబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ నాయకులు మేశాస్త్రి అప్పారావు, పెనగంటి చెలయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదు దరఖాస్తులు అందజేస్తున్న ఆర్డీఓ శాంతి



గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ అరుణకుమారి



బొండపల్లి మండలంలోని బోడసింగిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిత్య కాలేజ్ విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది



ఎస్.కోటలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న ఎలక్షన్ డీటీ నారాయణమ్మ

చీపురుపల్లి: ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని ఆర్డీఓ బి.శాంతి అన్నారు. ఓటరు నమోదుపై పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. అతి థిగా హాజరైన ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటు హక్కు నమోదు చేసుకుని ఉంటే ఓటర్ల జాబి తాల్లో పేర్లు ఉన్నాయో లేదో సమీపంలో ఉన్న బీఎల్ఓల వద్ద సరి చూసుకోవాలన్నారు. అంతకుముందు ఓటు హక్కు నమోదు, వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తహసీల్దార్ ఎం. సురేష్ ఎన్నికల డీటీ సురేష్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

గజపతినగరం: 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎం.అరుణకుమారి సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదు పై సోమవారం ఆమె అవగాహన కల్పించారు.ఎలక్షన్ డీటీ సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

బొండపల్లి: అర్హులంతా తప్పని సరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్ఐకరుణకుమార్ సూచించారు. మండలంలోని బోడసింగిపేట గ్రామంలో సాయిసిద్ధార్థ కళాశాలతో పాటు , ఆదిత్య డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో ఓటు హక్కు నమోదుపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులతో ప్రతిజ్ఞ చే యించారు. ఆయా కళాశాలల కరస్పాండెంట్‌లు శీరంరెడ్డి పెద్దినాయుడు, ఎం. శివాజీ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వద్దు

శృంగవరపుకోట: మన భవిష్యత్‌ను మనమే రాసుకునే ఒక ఆయుధం ఓటు అని, 18 ఏళ్లు నిండిన వారంతా నిర్లక్ష్యం చేయకుండా ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు విద్యా ర్థులకు సూచించారు. స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కు నమోదు, ఓటు ఆవశ్యకతపై సోమవారం అవగాహన కల్పించారు. ఎలక్షన్ డీటీ వి.నారాయణమ్మ, నోడల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ దిగుబడి పరిశీలన



వేరుశనగ దిగుబడిని పరిశీలిస్తున్న ఏఓ తిరుపతిరావు

గుర్ల: మండలంలోని కొండగండ్రేడులో వేరుశనగ పంట దిగుబడిని ఏఓ ఎం.తిరుపతిరావు సోమవా రం పరిశీలించారు. రైతు దయానంద సరస్వతి మాట్లాడుతూ వ్యవసాయశాఖ అందించిన కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాలను సుమారు 25 సెంట్లలో 30 కిలోలు వేయగా 19 బస్తాల దిగుబడి వచ్చిందని వ్యవసాయ అధికారులకు వివరించారు. ఏఓ మాట్లాడుతూ కదిరి లేపాక్షి రకం విత్తనాల సాగు చేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. పలు గ్రామాల్లో రైతులు జేసీ 24 రకం వేరుశనగ వేశారని, అయితే 25 సెంట్లలో కేవలం అయిదు బస్తాల పంట మాత్రమే దిగుబడి వస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. కదిరి లేపాక్షి రకం సాగు చేసిన చోట ఎకరానికి 90 బస్తాల దిగుబడి వస్తోందని అన్నారు.

నేడు పెదమానాపురంలో వైద్యశిబిరం

దత్తిరాజేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పెదమానాపురం గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో వైద్యనిపుణులు అన్నిరకాల వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు అందజేస్తారని పేర్కొన్నారు. సచివాలయం పరిధి ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

పశువుల వ్యాన్ సీజ్



పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వ్యాన్‌లో ఉన్న పశువులు

దత్తిరాజేరు: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 11 పశువులను వ్యాన్‌లో తరలిస్తున్న వ్యాన్‌ను ఎస్.భూర్జవలస పోలీసులు సోమవారం పట్టుకుని సీజ్ చేశారు. ఎస్ఐ లక్ష్మీ ప్రసన్నకుమార్ తెలిపిన వివరాలు...పార్వతీపురం మండలం అడ్డాపుశీల నుంచి అలమండకు అనుమతులు లేకుండా వ్యాన్‌లో పశువులు తర లిస్తుండగా పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. వ్యాన్ యజమాని కామేశ్వరరావుపై కేసు నమోదు చేశారు.

'పల్లె నిద్ర'ను విజయవంతం చేయండి



పల్లె నిద్ర కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి నియోజకవర్గంలో నిర్వహించనున్న పల్లెనిద్ర కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజయవంతం చేయాల ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కోరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గజపతిన గరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, నాయ కులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎందుకు ఆంధ్రాకు జ గనే కావాలి' కార్యక్రమాన్ని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు సచివాలయాల వారీగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో పల్లెనిద్ర చేయాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో ప్రజల కష్టనష్టాలను తెలుసుకోవాలని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని దిశా నిర్దేశం చేశారు.

బీజేపీ నియోజకవర్గస్థాయి సమావేశం



సమావేశమైన బీజేపీ నాయకులు

గజపతినగరం: భారతీయ జనతా పార్టీ(బీజేపీ)ని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు అంతా కృషిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవర ఈశ్వరరావు కోరారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ గజపతినగరం నియోజకవర్గస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఓటర్ల జాబితాపై ఇంటింట సర్వే చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ మహిళా నేతలు ప్రగడ కల్యాణి, మండపాక భారతి, గజపతినగరం,బొండపల్లి,దత్తిరాజేరు మండలాల పార్టీ అధ్యక్షులు ఏడుకొండలు, నానిబాబు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

కొత్తవలస: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.హర్ష కోరారు. బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని, నిరుద్యోగం పెరు గుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసు కెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నాగేష్, రాజు, కల్యా ణ్ తదితరులు పాల్గొన్నారు.

పుణ్యగిరిలో మెట్లమార్గం నిర్మాణానికి భూమిపూజ



సీసీ రోడ్డు, మెట్ల నిర్మాణపనులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు

శృంగవరపుకోట: ఉత్తరాంధ్రంలో ప్రసిద్ధ శైవక్షేత్రంగా వాసికెక్కిన పుణ్యగిరి కొండపైకి భక్తులు రాకపోకలు సాగించేందుకు మరో ప్రత్యామ్నాయ మార్గం నిర్మాణం కోసం పుణ్యగిరి దేవస్థానం చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ నేతృత్వంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దంపతులు సోమవారం భూమిపూజ చేశారు. దారగంగమ్మ లోయ నుంచి పుణ్యగిరి దేవస్థానం వరకు సీసీ రోడ్డు, మెట్ల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ దంపతులు పూజలు చేసి ప్రారంభించారు. ఈప్రతిపాదన గత కొన్ని దశాబ్దాలుగా ఉన్నా ఎవ్వరూ స్పందించలేదు. గతంలో ఎంపీ నిధులు వచ్చినా, ప్రతిపాదిత పనులకు నిధులు చాలవని వదిలేశారు. ఎట్టకేలకు దేవస్థానం చైర్మన్ రామకృష్ణ రోడ్డు పనులు చేయాలని పూనుకున్నారు. దీంతో శివరాత్రి సంబరాల్లో, కార్తీకమాసంలో భక్తుల ఇబ్బందులు తీరనున్నాయి. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, దేవస్థానం బోర్డు డైరెక్టర్లు స్థానిక నాయకులు హాజరయ్యారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ



విలేకరులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శిరీష

చీపురుపల్లి: సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెడ్పీటీసీగా తన రెండేళ్ల పదవీ కాలంలో రూ.1.2 కోట్లు జిల్లా పరిషత్ నిధులు వెచ్చించి మండలంలో సీసీ రోడ్లు, కాలువలు ఇతర మౌలి క వసతులు కల్పనకు కృషి చేశామని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీల కు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ తో కలిసి పని చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సహకారంతో మండలాన్ని ఎంపీపీతో కలిసి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

తిరుమల పాదయాత్రకు సహకరించండి



వేపాడలో తిరుమల పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలనే సంకల్పంతో తాను 43 రోజుల పాటు చేపట్టనున్న తిరుమల పాదయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో, వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో, కొత్తవలసలో నెక్కలనాయుడు బాబు క్యాంపు ఆఫీస్‌లో ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఆయా సమావేశాల్లో రఘురాజు మాట్లా డుతూ ఈనెల 8వ తేదీన మధ్యాహ్నం 3గంటలకు బొడ్డవరలో తన ఇంటి నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నామని, 43 రోజుల పాటు తిరుమల పాదయాత్ర చేసి డిసెంబర్ 21న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజున శ్రీవారిని దర్శించుకోనున్నట్లు చెప్పారు. ఈయాత్రలో తనకు సంఘీభావం పలికి, యాత్రలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఈసమావేశాల్లో ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, నాయకులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సన్మానం



డాక్టర్ సతీష్‌ను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

శృంగవరపుకోట: బొద్దాం పీహెచ్‌సీ వైద్యాధికారిగా పనిచేసి పలువురి మన్ననలు అందుకున్న శీరం సతీష్ ఇటీవల శ్రీకాకుళం రిమ్స్ మెడికల్ కళాశాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన్ని కొట్టాం పీహెచ్‌సీ వైద్యాధికారులు జె.హారిక, సతీష్ వైద్య సిబ్బంది తో కలిసి స్థానిక ఇందుకూరి రిసార్ట్స్‌లో సోమవారం సన్మానించారు. ఈసందర్భంగా వైద్యాధికారి హారిక మాట్లాడుతూ డాక్టర్ సతీష్ తను పనిచేసిన ప్రభుత్వ ఆస్పత్రిలో కాకుండా పొరుగున ఉన్న ఆస్పత్రుల్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా తగిన వైద్య సలహాలు ఇస్తూ, వృత్తిపరమైన సందేహాలు తీర్చేవారన్నారు. బొద్దాం పీహెచ్‌సీని సమూలంగా మార్చి, అద్భుత సేవలు అందించి, తనలా వృత్తిలోకి కొత్తగా వచ్చిన వారికి తమలాంటి వారికి సూచనలు సలహాలు ఇచ్చిన ఆయనకు రుణపడి ఉంటామన్నారు. కొట్టాం, బొద్దాం పీహెచ్‌సీ నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్

బొండపల్లి: గ్రామాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులపై ఉందని ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో పలు అంశాలపై సమీక్షించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఇప్పటికే చాలా సచివాలయాల పరిధిలో రైతు భరోసా కేంద్రాలు,హెల్త్‌వెల్‌నెస్ కేంద్రాలు, సచివాలయాల భవనాల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇంకా అసంపూర్తిగా ఉన్న చోట పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పా రు. స్పందనలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈఓపీఆర్డీ సుగుణాకరరావు తదితరులు పాల్గొ న్నారు.